www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 13 డిసెంబర్ 2025
5
తిరుపతి

నాణ్యమైన విద్య కావాలి... డ్రగ్స్ మాకొద్దు..!

- వేడుకగా ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు ప్రారంభం
- ప్రతినిధుల సభలో మాజీ జస్టిస్ చంద్రు ప్రారంభోపన్యాసం

తిరుపతి పురవీధుల్లో కదం తొక్కిన విద్యార్థిలోకం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి సిటి, తిరుపతి టౌన్

'విద్య కాషాయీకరణ వ్యతిరేక పోరాటంలో విజయం మనదే... అన్నమయ్య కీర్తనలు చెబుతాయి..మనమంతా ఒక్కటేనని.. మీరెవరు మమ్మల్ని కులమతాల పేరుతో విడదీయడానికి.. విద్య అనేది హిందూ భావజాలంతో కాదు, ఉన్నత ప్రమాణాలతో ఉండాలి'

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య

'కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలయ్యింది, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కటి నెరవేర్చకపోగా వరల్డ్‌క్లాస్ ఎడ్యుకేషన్ తెస్తామని మంత్రి నారా లోకేష్ అంటున్నారు. మా నాయకుడు పెంచలయ్య డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంటే నెల్లూరులో దారుణంగా హత్య చేశారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి. పెంచలయ్య స్ఫూర్తితో డ్రగ్స్ అంతం.. ఎస్ఎఫ్ఐ పంతం అనే నినాదంతో మహాసభ పిలుపు ఇవ్వనుంది.

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్

ఉన్నత విద్యను అందించే విశ్వ విద్యాలయాల్లో మతతత్వాన్ని ప్రేరేపించే వ్యక్తులకు వైస్‌ఛాన్సలర్ పదవులు ఇస్తూ, ఉన్నత విద్యను కాషాయమయం చేస్తున్నారు.. విద్యార్థి నాయకుడిగా ఎదిగి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు, ప్రస్తుతం విద్యార్థిసంఘాలపై ఆంక్షలు పెట్టడం ఏంటి..

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు

విద్యార్థులను ఘాతుకంగా హింసించి చంపే హంతకులు చంద్రబాబు క్యాబినెట్లో ఉన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తున్నారు.

- తెలంగాణా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

ఎంతోమందికి విద్యను అందించిన టిటిడిలో బిజెపి వచ్చిన తరువాత హిందూ మతం పేరుతో క్రిష్టియన్, ముస్లీం, మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తుంది. మాక్ అసెంబ్లీ విద్యార్థులతో నిర్వహించడం కాదు, అన్ని కాలేజీల్లో విద్యార్థిసంఘాలకు ఎన్నికలు పెట్టి చూస్తే ఎస్ఎఫ్ఐ సత్తా ఏంటో చూపిస్తాం..

-వి.నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు

పూలే విగ్రహానికి పూలవేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

బహిరంగ సభ వేదికపై అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కేజీ నుంచి పీజీ వరకూ కోట్లల్లో ఫీజులు

- పేదలకు ఉచిత విద్యకోసం ఉద్యమించాలి
- ఎస్ఎఫ్ఐ ప్రతినిధుల సభలో రిటైర్డ్ జస్టిస్ కె.చంద్రు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



దేశంలో పేదలకు ఉచిత విద్య అందడం లేదని, కేజీ నుంచి పీజీ వరకు కోట్లాది రూపాయలు డబ్బులు ఫీజుల రూపంలో ఖర్చు చేయాల్సి వస్తోందని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు అన్నారు. ఒక్క పీజీ సీటుకి కోటి రూపాయలు ధర పెట్టడంతో సామాన్య మధ్య, పేద వర్గాలు చదువుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి కచ్చపి ఆడిటోరియం వేదికగా 25వ రాష్ట్ర మహాసభల ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థి ఉద్యమ అగ్రనేతలు భగత్ సింగ్, సీతారాం ఏచూరి, మాజీ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కె.చంద్రు మాట్లాడుతూ ట్రంప్ నా స్నేహితుడని పదే పదే చెబుతున్న మోడీ భారతదేశంపై 50 శాతం సుంకాలు వేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వీరసావర్కర్ విగ్రహం పెట్టడం దారుణం అన్నారు. వీర సావర్కర్ పేరుతో స్టాంప్ ని రిలీజ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. అండమాన్ నికోబార్ ఎయిర్పోర్టుకు వీరసావర్కర్ పేరు పెట్టడం దారుణమన్నారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వాటి గురించి మోడీ ప్రభుత్వం రాజకీయం చేయడం బాగో లేదన్నారు. వందేమాతరం అన్ని వర్గాల ప్రజలు ఆశిస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం హిందూ ఓట్ల కోసం పాకులాడం దారుణం అన్నారు. పేదలకు ఉచిత విద్య కోసం ఎస్ఎఫ్ఐ మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ చేస్తున్న ఉద్యమాలు విద్యార్థి లోకానికి తలమానికమని అన్నారు.

ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ యం సాజి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను ఆర్ఎస్ఎస్ బిజెపి కాషాయీకరణ చేశాయని, దీనివల్ల సామాన్య మధ్య తరగతి పిల్లలకు ఉచిత విద్య అందడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం ఉచిత విద్యను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా 89 వేల ప్రభుత్వ స్కూళ్లమూత బడ్డాయి అన్నారు. ఎక్కువగా బిజెపి పాలించే రాష్ట్రాల్లో గుజరాత్, అస్సాం, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల్లో 65 లక్షల మంది బడి మానేశారని గుర్తు చేశారు. ఉచిత విద్య పేదలకు ఎక్కడ లభిస్తుందని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం అదానికి అస్సాం రాష్ట్రంలో నాలుగు రూపాయలకు గుజరాత్‌లో ఒక్క రూపాయికి ఎకరా భూమి ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత విద్యకు మాత్రం నిధులు లేవని ఏవేవో సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌పరం చేస్తున్నారన్నారు. ఒక్క రూపాయికి దేశంలో ఒక చాక్లెట్ కూడా రాదని గుర్తు చేశారు. అదానికి మాత్రం ఒక్క రూపాయికి ఎకరా భూమి ఇవ్వడం దారుణం అన్నారు. ఆ రాష్ట్రాల్లో ఎస్ఎఫ్ఐ అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ఉచిత విద్యతో పాటు నాణ్యమైన నిపుణులతో విద్యను నేర్పిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కే ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, ఉచిత విద్య కోసం, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి అధికారుల దష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చేస్తున్నామన్నారు. ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ సీతారాం ఏచూరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. గోవింద ధామం అధ్యక్షులు టెంకాయల దామోదరం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్య వ్యవస్థ అభ్యున్నతి కోసమే పోరాడుతూ ఉంటుందని, వారి పోరాటానికి విద్యార్థుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

నగరంలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ

SFI
కామ్రేడ్ భగత్ సింగ్
SFI
ప్రపంచ విప్లవకారుడు
చేగువేరా

అంగన్వాడీలకు వేతనాలు పెంచకుంటే... కూటమికి అధోగతే

గుజరాత్ కోర్టు తీర్పును అమలు చేయండి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల మహాధర్నా

అంగన్‌వాడీల మహాధర్నాలో ప్రసంగిస్తున్న కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

'అంగన్‌వాడీల వేతనాలు పెంచకుంటే కూటమికి అధోగతి తప్పదని, గుజరాత్ మోడల్ అని చెప్పుకోవడం కాదని, గుజరాత్ కోర్టు తీర్పును అమలు చేయాలి' సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బాలింతలకు, చిన్నపిల్లలకు, గర్భిణులకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమవంతు సేవలు అందిస్తుంటే, 2023, డిసెంబర్‌లో కనీస వేతనం పెంచకుండా నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి పట్టిన గతే, కూటమికీ పడుతుందన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రకమిటీపిలుపు మేరకు తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాదిమంది మహాధర్నా నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె. నాగరాజమ్మ, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు గుడ్లూరు భారతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కందారపు మురళి మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలోను వేతనాలు పెంచడంలోనూ తీవ్ర నిర్లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం చూపుతోందని, తక్షణం ఈ వైఖరి మార్చుకుని వేతనాలు పెంచకుంటే కూటమి పార్టీలకు రాబోయేది గడ్డు కాలమేనని అన్నారు. 2023 డిసెంబర్లో నిర్వహించిన 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఎంతోమంది బలిదానాలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని, రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరింత ముందడుగు వేసి లేబర్ కోడ్ లపై తీర్మానం చేసిందన్నారు. 8 గంటల పని విధానం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయని, ఇప్పుడు 13 గంటలు పనిచేయాలని, కనీస వేతనం రూ.178 రూపాయలుగా ఇచ్చేట్టుగా లేబర్ కోడ్ ద్వారా తెలుస్తుందన్నారు. గుజరాత్ లోని అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు అక్కడి హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లకు రూ.24,800, హెల్పర్లకు రూ.20,400 ఇవ్వాలని ఆదేశించిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం పెంపుదల చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 3362 అంగన్వాడీ సెంటర్లను అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరసన ధర్నా కారణంగా మూసి వేయడం జరిగిందని, హామీల అమలు కోసం 6362 మంది జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కు తరలివచ్చారన్నారు. రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వకపోతే అంగన్వాడీల సత్తా చూపుతామన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు గుడ్లూరు భారతి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ మాట్లాడుతూ 2023 లో నిర్వహించిన సమ్మె కారణంగా ఏడు డిమాండ్లను సాధించుకున్నామని, మిగిలిన 12 డిమాండ్లు కూటమి ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు ప్రసాదరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి మునిరాజా, ఏర్పేడు సిఐటియు కార్యదర్శి కరీముల్లా, కెవిబి పురం మండల సిఐటియు కార్యదర్శి నాగరాజు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, తిరుపతి పట్టణ కార్యదర్శి ఎన్ డి రవి, జిల్లా కార్యదర్శి సర్దార్ శివకుమార్, వేల సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తూ..



ఘటనాస్థలంలో మృతదేహాలు

విహారయాత్ర విషాదం

- 'చింతూరు' ఘటనలో ఆరుగురు దుర్మరణం
- చిత్తూరులో ఐదుగురు, తిరుపతిలో ఒకరు
- పుణ్యక్షేత్రాలకు వెళ్లి విగతజీవులుగా స్వస్థలాలకు
- మృతదేహాలను తీసుకొచ్చే ఏర్పాట్లలో యంత్రాంగం
- ఎంఎల్ఎ, ఎంపి, సిపిఎం దిగ్భ్రాంతి

మృతుల వివరాలు

ఈ ప్రమాదంలో శైలజా రాణి, శ్యామల, పి.సునంద, శివ శంకర్ రెడ్డి, ఎస్‌వి.నాగేశ్వరరావు, కె.కృష్ణ, శ్రీకళ, దొరబాబు, కృష్ణ కుమారి మృతిచెందారు. వీరంతా చిత్తూరు జిల్లాలోని పలు మండలాలకు చెందిన వారు. క్షతగాత్రులలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. వారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారిలో తిరుపతికి చెందిన వ్యక్తి -1, చిత్తూరు -2, పలమనేరు -2, తవనంపల్లి -1, కర్నాటక -2, తెనాలి-1 ఉన్నారని సమాచారం.

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, యంత్రాంగం

పుణ్యక్షేత్రాలకు వెళ్లాలని చిత్తూరు, తిరుపతి జిల్లావాసులు చిత్తూరుకు చెందిన విగ్నేశ్వర ప్రైవేట్ ట్రావెల్స్ బుక్ చేసుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మొత్తం 32 మందిని బుక్ చేసుకుంది. ఈనెల ఆరో తేదీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుని, 13వ తేదీ ఉదయానికల్లా చిత్తూరుకు వచ్చి చేరాల్సి ఉంది. ముందురోజే స్నేహితులకు బంధువులకు వీడియోకాల్స్ చేసి మరీ ఉత్సాహంగా వారు చూసిన పుణ్యక్షేత్రాలన్ని వివరిస్తూ రెండు రోజుల్లో వచ్చేస్తామని చెప్పారు. అయితే తెల్లవారే వారి బతుకులు తెల్లారిపోతాయని వారికి తెలియదు. తెల్లవారుతుండగా ఊహించని కుదుపు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి - చింతూరు ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలో శుక్రవారం తెల్లవారుజాము మూడున్నర గంటలకు వారు ప్రయాణిస్తున్న ప్రైవేటు బస్సు అదుపుతప్పి పెద్ద లోయలో తలకిందులుగా పడిపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతిచెందారు. వారిలో నలుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. మిగతావారంతా గాయపడ్డారు. వారంతా చింతూరు, భద్రాచలంల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురయ్యిందనే వార్త వినగానే తమ వాళ్లేమయ్యారని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని బంధువులు, కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. బస్సులో ప్రయాణిస్తున్న 32 మందిలో తొమ్మిది మంది అక్కడికక్కడే మృతిచెందగా, గాయపడ్డ వారిని అల్లూరి జిల్లా చింతూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తీర్థయాత్రలకు వెళ్లిన వారిలో చిత్తూరు నగరం మరారివీధి, దేవాంగవీధులకు చెందిన వారు ఏడుగురు వెళ్లారు. ఇందులో నాగేశ్వరరావు, శ్రీకళ బస్సు ప్రమాదంలో మృతిచెందారు.

పోలీసుల కథనం మేరకు.. ఈ నెల 6న చిత్తూరు నుంచి 35 మంది ప్రయాణికులతో ప్రైవేటు బస్సు బయలుదేరింది. ఇద్దరు డ్రైవర్లు ఆ బస్సులో ఉన్నారు. కోటప్పకొండ, అమరావతి, మంగళగిరి, విజయవాడ, ద్వారకా తిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది, కోటిపల్లి, పెనుగొండ, ద్రాక్షారం, అన్నవరం, అరసవల్లి, శ్రీకూర్మం, సింహాచలం, అరకులోయ ప్రాంతాలకు వెళ్లి వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. తిరిగి అరకులోయ నుంచి గురువారం సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం దర్శనానికి వస్తుండగా మారేడుమిల్లి ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలోకి రాగానే బస్సు అదుపుతప్పి 30 అడుగుల లోయలోకి పడిపోయింది. అందరూ నిద్ర మత్తులో ఉండగానే ఈ హఠాత్పరిణామం చోటుచేసుకుంది. చుట్టూ చీకటి. ఏం జరిగిందో తెలుసుకునేలోపు విగతజీవులుగా తమవారు కనిపించారని క్షతగాత్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనా స్థలం దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ప్రమాద సమాచారం బయట ప్రపంచానికి చేరడానికి చాలా ఆలస్యం జరిగింది. ఫోన్ సిగ్నల్స్ కూడా బాధితులకు అందని పరిస్థితి. గాయాలపాలైన వారు తమ వద్ద ఫోన్లతో అతికష్టం మీద సమాచారం తెలపడంతో చింతూరు మండల కేంద్రం నుంచి 108 వాహనం చాలా సేపటికి ఘటనా స్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ముందుగా చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను ఇక్కడికే తీసుకొచ్చారు.

ప్రమాదానికి కారణమేంటి ?

వారం రోజులుగా అల్లూరి జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. పొగ మంచూ విపరీతంగా కురుస్తోంది. వేకువజామున ఎదురుగా ఉన్న పరిసరాలు, రోడ్డు సైతం కనిపించడం లేదు. ఇదే పరిస్థితి మారేడుమిల్లి ఘాట్‌లో శుక్రవారం నెలకొంది. పైగా డ్రైవర్‌కు అనుభవం లేకపోవడం బస్సును కంట్రోల్ చేయలేకపోయినట్టు తెలుస్తోంది.

చిత్తూరు జిల్లా కలెక్టర్ అప్రమత్తం

ఘటన తెలిసిన వెంటనే చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజాప్రతినిధులు అప్రమత్తమయ్యారు. చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ దేవంగ, మరారి వీధుల్లో పర్యటించి మృతుల బంధువులను, స్నేహితులను ఓదార్చారు. నాగేశ్వరావు, శ్రీకళ కుటుంబ సభ్యులు అమెరికాలో ఉన్నట్లు తెలియడంతో పోలీసులు వారికి సమాచారం అందించారు. టూరిస్టు ఆర్గనైజర్ వజ్రమణి చిత్తూరు మురకంబట్టుకు చెందిన వ్యక్తి. ఇతడి డైరీలో ఉన్న సమాచారం మేరకు టూరిస్టు బస్సులో 32 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు, ఒక వంటమనిషి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. వంట మనిషి దొరబాబు మరణించారని ఇతడు తవనంపల్లి మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పలమనేరు మునినాయాణ శెట్టివీధికి చెందిన సునంద (50), శివశంకర్‌రెడ్డి (50) టూరిస్టు బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఉన్నారు. పలమనేరు మృతుల కుటుంబ సభ్యులను పలమనేరు ఎంఎల్ఏ అమరనాథరెడ్డి , ఏరియా కౌన్సిలర్ కుమార్ పరామర్శించారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. మృతదేహాల తరలింపుకు జిల్లా నుండి ఫ్రీజర్ బాక్సలతో కలిపి 5 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని, ప్రయాణికులను తిరిగి జిల్లాకు తీసుకురావడానికి రవాణా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

తిరుపతిలో శైలజారాణి (64)

బస్సు ప్రమాదంలో తిరుపతికి చెందిన మహిళ మతి చెందారు. తిరుచానూరు టెలిఫోన్ కాలనీకి చెందిన రిటైర్డ్ గ్రంథాలయాధికారిణి శైలజారాణి(64)గా గుర్తించారు. ఆమెకు తోడుగా వెళ్లిన రామస్వామి పిళ్లై దంపతులకు గాయాలై చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ఘోర రోడ్డుప్రమాద ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్, సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతదేహాలను త్వరితగతిన వారివారి స్వస్థలాలకు చేరేలా చూడాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వాడ గంగరాజు విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో టిడిపి కార్యకర్త నాగేశ్వరరావు మృతిచెందడం బాధాకరమని ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ అన్నారు. నగరానికి చెందిన మరో మహిళ శశికళ మృతిచెందారని, వారి అబ్బాయి అమెరికాలో ఉండగా సమాచారం అందించామన్నారు.

ఉమ్మడి జిల్లాల మృతులు

చిత్తూరు మరారి వీధికి చెందిన, నాగేశ్వరరావు, శ్రీకళాదేవి

పలమనేరుకి చెందిన శివ శంకర్ రెడ్డి , సునందన

దొరబాబు తవణంపల్లి మండలం వంట మనిషి



తిరుపతి శైలజారాణి

ఒక్కసారిగా బస్సు కుదుపునకు గురై పడిపోయింది

- షేక్ ముంతాజ్, చిత్తూరు

తీర్థయాత్రికులతో పాటుగా అన్ని ప్రాంతాలు చూడాలనే ఉత్సాహంతో నేను ముస్లిం అయినప్పటికీ నాతోటి వారితో యాత్రకు బయలుదేరాను. దురదృష్టవశాత్తు ఇలా జరిగింది నా చేయి విరిగిపోయింది. వెనుక వీపు భాగంలో ఎముకలు విరిగినట్లు వైద్యులు తెలిపారు. సర్వ మతాలు ఒకటే అంటూ సన్నిహితంగా ఉండే నా పొరుగువారు ఇలా దుర్మరణం పాలుకావడం నన్ను చాలా బాధించింది. ఈ బస్సు ఘటన వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయాను. అసలు బస్సులో ఆ క్షణాన ఏం జరిగిందో కూడా అర్థం కాలేదు.

నా కళ్ల ఎదుటే భర్త చనిపోయాడు..

-ఎస్.నాగేశ్వరి, చిత్తూరు జిల్లా

నా కళ్ల ఎదుటే నా భర్తకు తీవ్ర గాయాలపాలై చనిపోయాడు. ఈ వయసులో నాకు దిక్కెవరు ? నేను ఎవరిని ఆశ్రయించాలి, నాకు నేను, నాకు ఆయన ఈ వృద్ధాప్యంలో తోడునీడగా ఉండే వాళ్లం. తీర్థయాత్రలకు వెళ్లి దైవదర్శనం చేసుకుని పుణ్యం సంపాదించుకుందామనుకునే సమయంలో ఇలాంటి దుర్ఘటన జరిగి నా జీవితంలో చీకటి మిగిల్చింది. మా బంధాన్ని విడదీసిన బస్సు ప్రమాదం మరి ఏ బంధాన్నీ విడదీయరాదు. మా ప్రాణాలను, మా జీవితాలను బస్సు ప్రమాదం ఇలా చీకటిమయం చేస్తుందని ఊహించలేదు.

ఏమైందో తెలుసుకునేలోగా తొమ్మిది మంది బలి

- పి.ప్రసాద్, డ్రైవర్

చింతూరు మండల కేంద్రానికి మరికొద్ది సేపట్లో చేరుకుంటామనగా ఈ ప్రమాదం జరిగింది. బస్సు లోయలో పడటంతో తొమ్మిది మంది దుర్మరణం పాలవడం నన్ను కలిచివేసింది. ఏం జరిగిందో తెలుసుకునేలోపే పలువురు కన్నుమూశారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లమి ఉన్నాం. నాతోటి డ్రైవర్ బస్సు డ్రైవింగ్ చేస్తుండగా నేను విశ్రాంతి తీసుకుంటున్నాను. ఈ క్రమంలోనే హఠాత్తుగా బస్సు ఒక్కసారిగా కుదుపుకు గురై తలకిందులై లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నా చేయి విరిగింది. వెన్నెముక దెబ్బతింది.



నాపై ముగ్గురి మృతదేహాలు

- వజ్రమణి, చిత్తూరు జిల్లా

ఒకసారిగా బస్సు పల్టీకొట్టడంతో వెనుక సీటులో ఉన్న నాపై ముగ్గురు వ్యక్తులు వచ్చి పడ్డారు. వారంతా మృతిచెంది కనిపించారు. బస్సు తలకిందులుగా ఉండటంతో బయటికి రావటానికి తీవ్రంగా కష్టపడ్డాం. ఎలాగోలా కిటికీలో నుండి బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాను. నాతోటి ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడటంతో ఊపిరి ఆడక చనిపోయారు. నేను రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నాను. విశ్రాంత సమయం కావడంతో తీర్థయాత్రలకు వెళదామని మా చిత్తూరు గ్రామస్తులు అందరం కలిసి విఘ్నేశ్వర ట్రావెల్స్ బస్సును కిరాయికి మాట్లాడుకుని ఈ తీర్థయాత్రలకు బయలుదేరగా ఈ విధమైన దుర్ఘటన జరిగింది.

ఆల్ ఇండియా హాకీ పోటీల్లో కానిస్టేబుల్ వరముని

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఈ నెల 4వ తేదీ నుంచి 15 వరకు గుజరాత్ రాజ్‌కోట్‌లో నిర్వహిస్తున్న 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్‌షిప్-2025 పోటీలలో బుచ్చి నాయుడు కండ్రిగ మండల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వరముని పాల్గొన్నారు. ఇటీవల జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపి 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్ షిప్ 2025కు ఎంపికైన ఆయన ఆ పోటీలకు హాజరయ్యారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ తిమ్మయ్య, ఎస్ఐ హరిప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. వరముని జాతీయ స్థాయి పోలీసు క్రీడా మైదానంలో తన ప్రతిభను చాటుకుంటారని సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

- కంకణాల పెంచల్ నాయుడు

గూడూరు ను జిల్లా చేయాలి
గూడూరు పోరాట సమితి
భారత వికాస్ పరిషత్

ర్యాలీ నిర్వహిస్తున్న కంకణాల పెంచల్‌నాయుడు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరును జిల్లా కేంద్రం చేయాలని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గూడూరులోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కంకణాల పెంచల్ నాయుడు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం చేయడానికి గూడూరుకు అన్ని అర్హతలు ఉన్నాయని బ్రిటీష్ కాలంలోనే రెవెన్యూ డివిజన్‌గా పేరు పొందిందని గుర్తు చేశారు. ప్రభుత్వం గూడూరును జిల్లా చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపండి..

- తహశీల్దారు మధుసూదన్ రావు

మాట్లాడుతున్న తహశీల్దారు మధుసూదన్‌రావు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపి సమస్యలు పరిష్క రించాలని తహశీల్దారు మధుసూదన్ రావు కోరారు. తహశీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, దరఖాస్తుదారులతో సమస్యను అడిగి తెలుసుకుని, రికార్డులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులను వెంటనే కార్డుదారులకు అందించాలని, గ్రామ కంఠంలో ఇంటి స్థలం కలిగి ఉండి, హౌసింగ్ స్కీంకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అనుభవ ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని భూ రీసర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిత్యావసర వస్తువులు లబ్ధి దారులకు సక్రమంగా అందుతున్నాయా..లేదా? పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు యుగంధర్, వీఆర్వోలు ఝాన్సీ రాణి, నరసింహులు, వెంకట రమణ, శ్రీనివాసులు, గుణ భూషణ్ నాయుడు, రాజశేఖర్, మల్లికార్జున్‌రెడ్డి, ప్రదీప్ నాయుడు, జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు రమాదేవి, రూప కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు మహిళా కళాశాలలో రోటర్యాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో కేన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డాక్టర్లు, రోటరీ క్లబ్ నిర్వాహకులు ప్రారంభించారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరిప్రియ ,డాక్టర్ బాల కాశీం పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ఇటీవల మహిళల్లోనూ ఎక్కువగా కేన్సర్ వస్తుందని ఆహారపు అలవాట్లలో మార్పు రావడం దీనికి కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, మల్లు విజయకుమార్ రెడ్డి, డాక్టర్ రోహిణి, విద్యాసాగర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు ,ముని గిరీష్ ,శ్రీధర్ రెడ్డి, గాయత్రి , విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిద్దటమే ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన చెప్పారు. శుక్రవారం ఉదయం 11వ డివిజన్ లోని అర్బన్ సెంటర్ లో మెప్మా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న సఖీ సురక్ష హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ రాష్ట్ర చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ , బి జె ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ మెప్మా ద్వారా నిర్వహిస్తున్న సఖి సురక్ష స్క్రీనింగ్ టెస్ట్‌లు మహిళలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఎం లు కృష్ణవేణి, సోము, సిఒ లు, జయరాం, ఆర్పిలు, హెచ్‌ఆర్పి లు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -కోట : కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ ను శుక్రవారం కోట మండల ఎంఈవో దారా మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్నం భోజనంను ప్రత్యక్షంగా రుచి చూశారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు.

హెల్మెట్ ధరించి ప్రమాదాలు అరికట్టాలి

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం ద్వారా ప్రాణా లను కాపాడుకోవచ్చని సీఐ సురేష్ కుమార్ అన్నారు.హెల్మెట్ వాడకంపై ప్రయాణికులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రికి రూ.15 లక్షల సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి ఎంజీఎం సంస్థల ఆధ్వర్యంలో రూ.15 లక్షలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి అందించారు. ఎంజిఎం విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఎమ్మెల్యే బొజ్జలను శుక్రవారం మయూర్ ఆహ్వానించారు. అనంతరం ఆయనతో కలిసి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు తన వంతు సాయంగా రూ.15 లక్షలు విరాళం అందించారు.

నేడు గంగినేని ప్రమాణ స్వీకారం

తరలి రావాలని పిలుపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు చైర్మన్‌గా టిడిపి సీనియర్ నేత గంగినేని చెంచయ్య నాయుడు శనివారం ప్రమాణం చేయనున్నారు. తన ప్రమాణ స్వీకారోత్సవానికి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని చెంచయ్య నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తనకు రెండో పర్యాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన టిడిపి అధిష్టానానికీ, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులసమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి తన వంతు పాటుపడతానని చెంచయ్య నాయుడు పేర్కొన్నారు.

ముంపు సహాయార్థంలో రాజకీయ జోక్యం

రోడ్డెక్కిన కళత్తూరు బాధితులు

ప్రజాశక్తి - కెవిబిపురం 'ముంపు బాధితులకు ప్రభుత్వం సాయం అందించడంలో రాజకీయ జోక్యం ఏంటి' అని కళత్తూరు ఎస్సీ కాలనీ ముంపు బాధితులు ప్రశ్నించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మూడు గంటల సేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ముంపు బాధితులను తోసివేసే ప్రయత్నం చేయడంతో ఓ దశలో వాగ్వాదం చోటు చేసు కుంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ నవంబర్ ఆరో తేదీ ఓళ్లూరు రాయలచెరువు కట్ట తెగి నీళ్ల కళత్తూరు ఎస్సీ కాలనీని ముంచెత్తింది. ప్రభుత్వం రేషన్ కార్డుకు 3వేల చొప్పున సాయం అందించి, అనంతరం 420 కుటుంబాలకు మరో పదివేల చొప్పున ఆర్థిక సాయాన్ని కలెక్టర్ వెంకటేశ్వర్ అందించారు. ప్రతి కుటుంబం లోనూ లక్ష నుంచి రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లగా, ప్రభుత్వం కంటితుడుపు చర్యగా సాయం చేయండం ఏంటని మండి పడ్డారు. పశువులు మరణించిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా రాజకీయ జోక్యంతో అయినవారికి పరిహారం ఇప్పించడంతో ముంపు బాధితులు రోడ్డెక్కామన్నారు. 90 మంది బాధితులకు కోటి ఐదు లక్షల ఆరువందల రూపాయల పరిహారం పడడంతో ఈ పరిస్థితి నెలకొంది. బాధితులందరికీ న్యాయం జరిగేంత వరకూ ఉద్యమం ఆగదన్నారు. ఆర్డీవో, కలెక్టర్ రావాలని భీష్మించుకుని కూర్చున్నారు. అధికారు లు ఎవరూ పట్టించుకోకపోవడంతో బాధితులు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. బాధితులందరికీ న్యాయం జరిగేంత వరకూ ఉద్యమిస్తామని బాధితులు తెలిపారు.

ఉపాధ్యాయులకు అవగాహన

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం గ్యారంటీ , ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీపై మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 కె రవీంద్రనాథ్, మండల విద్యాశాఖ అధికారి-2 ఏ ముని సుబ్రహ్మణ్యం, సీఆర్‌సి ప్రధానోపాధ్యాయులు కె రమణయ్య పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. చిన్నారుల అభ్యాసంలో పఠన, లేఖన నైపుణ్యాలు, సంఖ్యల పై అవగాహన బలపడేందుకు ఈ కార్యక్రమం కీలకమని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో అక్షరాస్యత పునాది బలపడేందుకు తగిన బోధనా పద్ధతులు ఉపయోగించాలని సూచించారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగ్రామమైన నారాయణవనం మండలంలోని భీముని చెరువు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 10.30 గంటలు కావస్తున్నా గ్రామ సచివాలయం తాళాలు తెరవకపోవడంతో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో పాటు జెడ్పీ సీఈఓ తో పాటు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. ఇలాంటి ఘటనలు తన స్వగ్రామంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని జెడ్పీ సీఈఓ, డిఎల్‌పిఓ లకు ఎమ్మెల్యే సూచించారు. అక్కడి నుండి అదే గ్రామంలో తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో వంటగదితో పాటు రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు, వంట కార్మికులకు దిశానిర్దేశం చేశారు. క్లాస్ రూమ్ లోకి వెళ్ళి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు.

నజీర్ ఆచూకీ తెలపాలి: వైసిపి

ప్రజాశక్తి- వాకాడు: వాకాడు బీసీ కాలనీకి నజీర్‌ను గురువారం గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు వాకాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నెల్లూరులోని 34వ డివిజన్‌కి చెందిన కార్పొరేటర్ షేక్ ఫమీద గురువారం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపి నుండి తిరిగి వైసీపీలోకి చేరడంతో ఆమెను టిడిపి నాయకులు భయభ్రాంతులకు గురి చేశారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. పోలీసులు త్వరగా స్పందించి నజీర్ ఎక్కడున్నారో గుర్తించి వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శుక్రవారం కోరారు. ప్రజలను టిడిపి భయభ్రాంతులకు గురిచేస్తోందని పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేది లేదని టిడిపి నాయకులను రామ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాడు వైసిపి ఇన్‌ఛార్జి ఏనుగు సుధాకర్ నాయుడు, సంపత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ముస్లిం సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి- వాకాడు: వాకాడు ముస్లిం శ్మశాన వాటిక (ఖబరస్థాన్)లో శుక్రవారం మొక్కల పెంపకంలో టేకు, రోజ్ వుడ్, ఎర్రచందనం మొక్కలు 200లు దాత షేక్ యస్దాని, మరో 120 మొక్కలను వాకాడు ముస్లిం ఐక్యవేదిక కమిటీ సభ్యులు సంయుక్తంగా అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక ఉపాధ్యక్షులు షేక్. మస్తాన్ ప్రసగించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల ముస్లిం ఐక్యవేదిక కమిటీ అధ్యక్షులు షేక్.ఖాజా రహమతుల్లా, కార్యదర్శులు షేక్ ఫయాజ్, షేక్ రహీం, షేక్ అక్బర్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ ఏఐ స్కిల్లింగ్ క్యాంపైన్‌పై పవర్ బిఐ రెండు రోజుల శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు డాష్‌బోర్డ్ ఇన్ ఎ డే, డేటా విజువలైజేషన్, డేటా ఇన్‌టిగ్రేషన్, డేటా మోడలింగ్, కార్డినాలిటీ, పవర్ క్వెరీ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై శిక్షణ ఇచ్చారు.

దుకాణానికి అడ్డు అని చెట్టు కూల్చివేత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో పర్యావరణ పరిరక్షణపై అధికారుల నిర్లక్ష్యం, కొంతమంది వ్యక్తుల లాభాపేక్ష ఘోరంగా బయటపడింది. తిరుపతి నగరి రోడ్ మెయిన్ స్కూల్ షాపింగ్ కాంప్లెక్స్ ముందు దాదాపు 40 సంవత్సరాలుగా నిలిచిన పచ్చని పెద్ద కానుగ చెట్టును దుకాణానికి అడ్డుగా ఉందనే నెపంతో రాత్రికి రాత్రే అక్రమంగా నేల కలిపినట్లు తెలిపారు.

స్థానిక నాయకుల పరోక్ష సహకారం?

పూల దుకాణం నడుపుతున్న వ్యక్తి, స్థానిక ఓ చోటా నాయకుని సహకారం తీసుకుని రహస్యంగా చెట్టును నరికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రజలు, వ్యాపారులు దీన్ని తీవ్రమైన అక్రమ చర్యగా ఖండిస్తున్నారు.

అటవీ శాఖ అధికారుల నిర్వాకం

చెట్టు నరికివేత అంటే ఎఫ్‌బి చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం అయినా అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పూర్తిగా పట్టించుకోకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. 'అధికారులు ముందే స్పందించి ఉంటే చెట్టు రక్షించబడేది అని స్థానికులు మండిపడుతున్నారు.

పెద్ద ఎత్తున నిరసన

నలభై ఏళ్ల చెట్టు వేసవికాలంలో కేవలం నీడనే కాదు, ఆ ప్రాంతం మొత్తం ఉష్ణోగ్రతను తగ్గిస్తూ, ప్రజలకు విశ్రాంతి ఇచ్చేది. దీన్ని అక్రమంగా నరికేయడంతో కాంప్లెక్స్‌లోని వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కస్టమర్లు నిలబడే స్థలం మారిపోవడం, వేడి తీవ్రత పెరగడం వల్ల వ్యాపారాలపై కూడా ప్రభావం పడుతున్నట్లు వారు చెబుతున్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

చెట్టు నరికిన వ్యక్తి, అతనికి తోడ్పడిన నాయకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పౌర సమాజం మున్సిపాలిటీ, అటవీ శాఖలకు డిమాండ్ చేస్తోంది. ఇకపై చెట్టు అక్రమంగా నరికితే జీరో టోలరెన్స్ విధానం అవలంబించాలని వారు కోరుతున్నారు.

అర్ధాంతరంగా ముగిసిన మున్సిపల్ సమావేశం

వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు బాయ్‌కాట్, నిరసన

బాయ్‌కాట్‌చేసి నిరసన తెలుపుతున్న వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-నాయుడుపేట: మునిసిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని అడ్డుకుంటూ సభ నుంచి వైసిపికి చెందిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌ను వ్యతిరేకిస్తూ బాయ్‌కాట్‌చేసి నిరసన తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాలను వైసిపికి చెందిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అడ్డుకుని సభ ముందుకు సాగకుండా బాయ్ కట్ చేసి బయటకు వచ్చేశారు. ఈ సందర్భంగా వైసీపీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువలు పనులను పూర్తి చేసినా ఆ కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తూ మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా కాలం గడుపుతున్నారని ఈ విషయమై ఆయనను పలుమార్లు కలసి బిల్లుల గురించి మొరపెట్టుకున్న సమాధానం చెప్పడం లేదని అప్పులు తెచ్చి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకి బిల్లులు ఇవ్వకపోవడంతో తెచ్చిన అప్పులకి వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నష్టపోతున్నప్పటికీ ఆయనలో ఏమాత్రం చలనం లేదని మున్సిపల్ కమిషనర్ వైఖరిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ సమావేశాన్ని ఆపివేశారు. మున్సిపల్ కమిషనర్ ఇకనైనా మానవతా దృక్పథంతో ఆలోచించి తన వైఖరిని మార్చుకుని కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులను ఇవ్వాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని కాంట్రాక్టర్లతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చిన తర్వాతే మునిసిపాలిటీకి సంబంధించిన ఎలాంటి సమావేశాలు నిర్వహిస్తామని వైసిపి కౌన్సిలర్లు, నేతలు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ధారా రవి,షేక్ షబ్బీర్ బాష, పాపారెడ్డి చంద్రారెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు చదలవాడ కుమార్, మరి కొంతమంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సాగు భూమిలో క్వారీలకు అనుమతి ఇవ్వద్దు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలో దళిత రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో క్వారీలకు అనుమతులు ఇవ్వద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడి ధనంజయలు డిమాండ్ చేశారు. టశుక్రవారం ఆయన రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నెలవాయిలోని సర్వే నెంబరు 296 నుండి 330 వరకు 90 ఎకరాల ప్రభుత్వ భూమిలో దళితులు నివాస గృహాలు ఉన్నాయని ఇక్కడే వ్యయసాయం చేసుకుంటుండగా ఈ భూములను కొందరు అధికార పార్టీ నాయకులు లక్షలాది రూపాయలకు దూర ప్రాంతాలకు వారికి సాగుభూమిలో క్వారీలకు అనుమతులు ఇచ్చేందుకు యత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటి వరకు తహశీల్దారుగా వున్న ఒకరు రైతుల అనుమతి, పంచాయతీ తీర్మానం లేకుండా ఏక పక్షంగా క్వారీలకు అనుమతులు ఇచ్చేందుకు యత్నిస్తున్నారని దీన్ని సహించేది లేదని హెచ్చరించారు. క్వారీలకు అనుమతులు ఇస్తే వారి యజమానులను భూమిలోకి దిగనీయకుండా అడ్డుకుంటామని, రైతులందరినీ సమీకరించి మరో పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

CLF LEVEL DEMONSTRATION

మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభావతి

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ: వెలుగు మహిళా సమాఖ్య సభ్యులందరూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభావతి సూచించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు చివర రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగు ప్రారంభించాక మహిళలు ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు. సీసీలు వీరజిన్న, వెంకటరత్నం, జీవ పాల్గొన్నారు.

అలసత్వం వద్దు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. స్థానిక పిఆర్ గెస్ట్ హౌస్‌లో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- వెంకటగిరి: ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వెంకటగిరి డక్కిలి బాలాయపల్లి మండలాల కౌన్సిల్ సమావేశాలు నిన్న పింజల వీరయ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా సహాధ్యక్షులు కుమారస్వామిఅధ్యక్షత వహించారు. యుటిఎఫ్ వెంకటగిరి కి చెందిన సోమశేఖరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీరాము లు, కరుణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సురేష్‌ను ఎన్నుకున్నారు. డక్కిలి మండలం గౌరవాధ్యక్షులుగా బాలాజీ , అధ్యక్షులుగా గంగారావు, అసోసియేట్ అధ్యక్షులుగా వాణిశ్రీ , వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా వి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా తిరుమలేశ్వరరావును ఎన్ను కున్నారు. బాలాయపల్లి మండలం గౌరవాధ్యక్షులుగా ఫీరోజ్ ఖాన్ అధ్యక్షులుగా శ్రీనివాసు లు, అసోసి యేట్ అధ్యక్షులుగా నరేంద్రనాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి విజయ కుమార్‌ను ఎన్నుకు న్నారు. కోశాధి కారి గా మన్నేటి చలపతినిఎన్నుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌పై ప్రజలలో అవగాహన కలిగించి బీమా పథకాలు ప్రజల జీవితాలకు ఎలా ఉపయోగపడతాయో తెలియజేసి బీమాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అధిక శాతంలో ఇన్సూరెన్స్ చేయించిన చంద్రశేఖర్,లలితా దేవి దంపతులను ఏవిఎస్ రెసిడెన్సిలో ఏర్పాటుచేసిన సన్మానంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డిఆర్‌యం భవాని శంకర్, బ్రాంచ్ మేనేజర్ యం లాజర్, సీనియర్ టియండి సుబ్రమణ్యంలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌బిఐ సంస్థ ద్వారా ఇన్సూరెన్స్ చేయించే విధంగా దాని ప్రాముఖ్యత తెలిపారు. అందరికంటే ఎక్కువ పాలసీలు తీసుకురావడంలో ప్రతిభ చూపించిన చంద్రశేఖర్ దంపతులను సన్మానించారు.

ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి -చిల్లకూరు: ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యలను ప్రజా దర్బార్ ద్వారా పరిష్కారం చేస్తామని గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ చిల్లకూరు మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.

క్రైం న్యూస్

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి -చంద్రగిరి : అనుమానంతో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలో శుక్రవారం చంద్రగిరి మండలంలోని నరసింగాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. అనుమానంతోనే దారుణ హత్య జరిగింది. మదనపల్లెలో అదృశ్యమైన ఆవుల నరసింహులు తిరుపతి జిల్లా నరసింగాపురంలో హత్యకు గురికావడం కలకలం రేపింది. తాంత్రిక శక్తులు ఉపయోగించి తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో నాగరాజు తన ఫ్రెండ్ మునిరాజుతో కలిసి నరసింహులను మామిడి తోటలోకి తీసుకెళ్లి కాళ్లు, చేతులు కట్టి ఊపిరాడనీయకుండా హతమార్చారు. తర్వాత పూడ్చి వేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధారించారు.

గుర్తు తెలియని వాహనంఢీ

స్కూటరిస్ట్ మృతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని పురిటి పాలెం సమీపంలోని జాతీయ రహదారి పై గుర్తు తెలియని వాహనం ఢీకొని స్కూటరిస్ట్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ తిరుపతయ్య కథనం మేరకు గూడూరు పట్టణ సమీపంలోని పురిటిపాలెం జాతీయ రహదారి వద్ద మణి (64) నెల్లూరు నుండి గూడూరుకి ద్విచక్ర వాహనం పై వస్తుండగా , వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో తలకు తీవ్రంగా గాయ మైందన్నారు. 108 ద్వారా గూడూరు ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి మణి మృతి చెందాడు అన్నారు. అనంతరం గూడూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేసున్నారు.

ఏనుగుల గుంపు హల్‌చల్

పంట పొలాలు ధ్వంసం

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి మండలం నాగపట్ల రెవెన్యూ పరిధిలో పలు ప్రాంతాలలో శుక్రవారం ఉదయం ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. వరి, అరటి, కొబ్బరి పంటలను ధ్వంసం చేసింది. కొద్ది రోజుల క్రితం పులిచెర్ల మండలంలో ఏనుగులు అక్కడే తిష్ట వేసి సంచరిస్తూ పంట పొలాలు ధ్వంసం చేస్తూ నాగపట్ల ప్రాంతానికి చేరాయి. అక్కడ ఏనుగుల ఘీంకారాలతో గ్రామస్తులు భయాందోళనకు గురై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ఏను గులను అడవిలోకి తరలించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రజలు రాత్రిపూట అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం రాత్రికి కందులవారిపల్లి, నారావారిపల్లి, నాగపట్ల, కళ్యాణిడాం పీటీసీ, రంగంపేట ప్రాంతాలలో సంచరించే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాంతాల వాసులు భయభ్రాంతులకు గురి కాకుండా సమాచారం వెంటనే అందించాలని అధికారులు సూచించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : గర్భిణులు వృద్ధులు, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పుత్తూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు, అంతర్జాతీయ యూనివర్సల్ హెల్త్ కవరేజ్‌డే సందర్భంగా మండల న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన ఆరోగ్య విజ్ఞాన సదస్సులో ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ జె చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు లో పుత్తూరు న్యాయవాదులు ఎం ఢిల్లీ నాథ్, ఎం వెంకటేష్‌లు , వైద్యులు, ఎంఎం సురేష్, డాక్టర్ పల్లవి పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక వృద్ధి

ప్రజాశక్తి-నాయుడుపేట: పెరటి కోళ్ల పెంపకంతో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని అధికారుల సూచనలతో పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాయుడుపేట ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. పేదరిక నిర్మూలన సంస్థతో కలిసి నాయుడుపేట రూరల్ ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు మాట్లా డారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) నాయుడుపేట మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎస్‌హెచ్‌జి సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీడీఓ కె.సురేష్ బాబు ఏపీఎం ఉమాదేవి,పశు వైద్య శాఖ ఏడి లు ఎస్ హెచ్ జి సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు రూ.6.79 కోట్లు మంజూరు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం లోని గ్రామీణ రోడ్లు నిర్మాణానికి రూ. 6.79 కోట్లు రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారడంతో, రోడ్డు పై ప్రయాణించే ప్రజలు రోజూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్య ను ఆ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే భాను ప్రకాష్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నగదును మంజూరు చేశారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-II AT BALLARI
M.V.C No.929/2024

Between:
Smt. Bellary Vinutha ...**Petitioner**
And
V. Giri Prasad and others ...**Respondents**

NOTICE TO THE RESPONDENT NO.1

To,
V.Giri Prasad S/o V.Murlikrishna, Aged about 32 years, Driver of the Maruthi Swift Dzire Car bearing Reg No.AP-03/CB-1665, R/o Plot No.8, Sripadha Apartments, near Mart Karkambadi road, Tirupati Urban Chittor district, A.P.

As, the above named petitioner has filed the above claim petition against you No.1 and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the death of petitioner No.1 husband in the motor vehicle accident, which taken place on 02-12-2019 at about 6-30.a.m., near Ravanappagari Palli Village, on Tirupati-Chitoor highway road, Chandragiri Mandal, Chittor district.

You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on 19th Jan-2026 at about 11:00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.

Given under my hand and seal of the court on this 08th day of December 2025.

(By order of the court)

K.RAHIM
Advocate for the Petitioners

Cheif Administrative Officer Prl. district & Sessions Judge Ballari

---

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-II AT BALLARI
M.V.C No.928/2024

Between:
Smt. Bellary Hemalatha and others ...**Petitioners**
And
V.Giri Prasad and others ...**Respondents**

NOTICE TO THE RESPONDENT NO.1

To,
V.Giri Prasad S/o V.Murlikrishna, Aged about 32 years, Driver of the Maruthi Swift Dzire Car bearing Reg No.AP-03/CB-1665, R/o Plot No.8, Sripadha Apartments, near Mart Karkambadi road, Tirupati Urban, Chittor district, A.P.

As, the above named petitioners have filed the above claim petition against you No.1 and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the death of petitioner No.1 husband in the motor vehicle accident, which taken place on 02-12-2019 at about 6-30.a.m., near Ravanappagari Palli Village, on Tirupati-Chitoor highway road, Chandragiri Mandal, Chittor district.

You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on 19th Jan-2026 about 11:00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.

Given under my hand and seal of the court on this 08th day of December 2025.

(By order of the court)

K.RAHIM
Advocate for the Petitioners

Cheif Administrative Officer Prl. district & Sessions Judge Ballari

---

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 141/2024

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. K.Syamala & Others ...Opponents

NOTICE TO OPPONENTS NO. 3

Opp.3) I.Ayyanna S/o. Late I. Venkataramana, APSPDCL, D.No.5-73, Ramakrishnapuram, Guravarajupalli Post, Renigunta Mandal, Tirupati District.

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 67022/39 Which was sanctioned bearing prior sanction order No. 66/2021 dated on 21-09-2021 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs. 3,47,835/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 05/2025

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. K.Lakshmipathi & 3 Others ...Opponents

NOTICE TO OPPONENTS NO.2, 3 & 4

Opp.2) N.Jayaprakash S/o N.Krishnamaraju, SG Teacher, MCUP Shool, Tirupati.
Opp.3) B.S Jyoshna D/O M.Subramanyam, Mahila Police and W&C Assistant, Chinakampalli Gram Panchayath, Irala Mandal, Chittoor District.
Opp.4) P.Penchalaiah S/o P.Chinnaiah, MP Worker Help Department, TTD Tirumala, Tirupati District.

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 82003/27 Which was sanctioned bearing prior sanction order No. 77/2022 dated on 26-08-2022 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs. 4,86,191/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 02/2025

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. T.Krishnaiah & others ...Opponents

NOTICE TO OPPONENTS NO. 7

Opp.7) M Babu suresh kumar S/o M.Daniel, office Assistant potu office TTD Tirumala

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 81006/36 Which was sanctioned bearing prior sanction order No. 95/2020 dated on 28-09-2020 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs. 366871/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 110/2024

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. R.Govindhamma & 2 Others ...Opponents

NOTICE TO OPPONENTS NO. 3

Opp.3) V.Meena Kumari w/o V.V.venkata Rathma achari, office subordinate in engineering section municipal corporation Tirupati.

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 56006/33 Which was sanctioned bearing prior sanction order No. 278/2017 dated on 30-10-2017 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs. 35811/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 140/2024

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. B.chalamaiah & 3 Others ...Opponents

NOTICE TO OPPONENTS NO. 1

Opp.1) B.chalamaiah S/o B.Chinna Munaswamy, Flot. No72, B type Quarters, Vinayaka Nagar Tirupati.

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 81006/33 Which was sanctioned bearing prior sanction order No. 95/2020 dated on 28-09-2020 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs.6,92,899/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT TIRUPATI
PRESENT: Sri. G. SREERAM KUMAR
A.R.C. No. 139/2024

M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch, rep by its Jr. Manager/ Authorized person ...Disputant
V/s
Mr. S.Jayalakshmi & 4 Others ...Opponents

NOTICE TO OPPONENTS NO. 1 & 2

Opp.1) S.Jayalakshmi W/o. B.chalamaiah, Flot.No72, B type Quarters, Vinayaka Nagar Tirupati.
Opp.2) B.chalamaiah S/o B.Chinna Munaswamy, Flot. No72, B type Quarters, Vinayaka Nagar Tirupati.

Whereas the above-named petitioner has made an application for reference of the dispute with regard to non-payment of subscription U/s 32 of Chit Fund Act, 1982 for the Chit series 80018/43 Which was sanctioned bearing prior sanction order No. 65/2021 dated on 21-09-2021 to be examined under the provisions of section 64 of Chit Fund Act, 1982. As on the date of filing disputed claim is **Rs. 9,90,990/-**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Tirupati, in person duly on date **20-12-2025 at 10.30 A.M.**

Hearing Date: 20-12-2025
By Order of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR TIRUPATI DISTRICT

ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలి

విద్యుత్ శాఖ ఈఈనరేందర్ రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఈఈ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9,10 తరగతుల విద్యార్ధిని విద్యార్థులకు ఇంధన పొదుపు పై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి ప్రసాద్ , ఎం ఈవో కాంచన, ఏఈ ఏడు కొండలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా కేన్సర్ సమస్యలు వస్తున్నా యని వీటిని ప్రారంభ దశలోనే తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి -పాకాల: పాకాల పట్టణంలో శ్రీరామ కృష్ణ ఆశ్రమం ప్రారంభించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి రామకృష్ణ ఆశ్రమ అధ్యక్షులు స్వామి సుక్రతా నందా, మహారాజ్ , కడప రామకృష్ణ ఆశ్రమ అధ్యక్షులు అనుపమానందా, మహారాజ్ , చెన్నై శ్రీ రామకృష్ణమఠం స్వామి యదునాకానందా మహారాజ్ హాజరై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన 50 సంవత్సరాలుగా సేవలందించిన సభ్యులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మఠస్వాములు మాట్లాడుతూ రామకృష్ణ ఆశ్రమ ప్రజలలో సేవా భావంతో పాటు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సుమారుగా 900 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంసి రామచంద్రారెడ్డి, ఎన్ పరందంనాయుడు, వి సుధాకర్ రెడ్డి , టిఆర్ సురేష్ , కేసాధ్యకి , ఓంకార్ సుబ్రహ్మణ్యం , దొరస్వామినాయుడుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

AP CHAMBERS
Business EXPO

ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఎక్స్ పోలో జిల్లా ప్రతినిధులు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఎక్స్‌పో కార్యక్రమం విజయవాడలో ఈనెల 12న ప్రారంభమై 14వ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు హాజరైనట్లు ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి శుక్రవారం పేర్కొన్నారు. విజయవాడలోని ఎస్ ఎస్ కన్వర్షన్ హాల్లో ఈ కార్యక్రమం ప్రారంభ మైందని వ్యాపారులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారన్నారు. వ్యాపారులకు సంబంధించిన కొత్త కొత్త అంశాలు ఈ ఎక్స్‌పోలో తెలుసుకునే అవకాశాలు ఉందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వ్యాపారస్తులు రావడం వల్ల అనేక సందేహాలు సెమినార్ నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ ఎక్స్ పో కార్యక్రమం వ్యాపారస్తులకు ఉచిత ప్రవేశం కల్పించారన్నారు.

నిబంధనలు లేని భవనాలకు నోటీసులు ఇవ్వండి

కమిషనర్ ఎన్ మౌర్య

ప్రజాశక్తి-తిరుపతి టౌన్:

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు నోటీసులు ఇచ్చి, బిపీఎస్, ఎల్‌ఆర్ఎస్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై భవన యజమానులకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్ మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. బిపీఎస్, ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ఎల్‌టిపీల (లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్)తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సవరించు కోవడానికి ఇచ్చిన బిపీఎస్, ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులు తక్కువగా వస్తున్నాయని తెలిపారు. బిపిఎస్ వల్ల కలిగే ప్రయోజనాలను ఎల్‌టిపీలు భవన యజమానులకు తెలపాలన్నారు. ఎవరైనా అదనపు అంతస్థులు నిర్మించాలనుకుంటే టిడిఆర్ బాండ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగష్టు 31 తరువాత అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిపీ ఖాన్, ఏసీపీ లు మూర్తి, పార్వతి ప్రియ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, టీపీవో లు మధు, వంశి, సంతోష్, ఎల్‌టిపీలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -కోట :

కోట మండలం విద్యానగర్ లో కార్ వాష్ సెంటర్ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మెడి పల్స్ రక్తనిధి కేంద్రం సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, కేంద్రం ఇన్‌చార్జ్ ఎం సురేష్ ప్రారంభించారు. ముప్పు వరపు వెంకటేశ్వరరావు,ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎమ్ సురేష్ పాల్గొన్నారు. రక్తదాతలకు పండ్లు బిస్కెట్లు సర్టిఫికెట్ తో పాటు ఫ్లాస్కోలను రక్తదాతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు , ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, ఎన్‌బికెఆర్ కళాశాలకు సేవలకు చెందిన ఉద్యోగి వైద్యులు షమీ, రక్తనిధి కేంద్రం సిబ్బంది, రక్త దాతలు పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పడాలి

ఎంపీడీవోకు గ్రామస్తుల వినతి

ఎంపిడివోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు:

తమ గ్రామ పంచాయతీని వేరుచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామంలోని ఉమ్మడిగా ఉన్న కీలపూడి, గజ సింగరాజపురం దళితవాడ, అక్కగారి పేట గ్రామ ప్రజలు శుక్రవారం ఎంపీడీవో మహమ్మద్ రఫీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడిగా ఉన్న కీలపూడి గజ సింగరాజపురం దళితవాడ, అక్కగారిపేటను వేరుచేసి అభివృద్ధి చేయాలని ఆ గ్రామస్తులు కోరారు. ప్రభుత్వం కల్పించిన ప్రకారం ఎక్కువగా ఉన్న గ్రామంలోని జనాభా నిష్పత్తి ప్రకారం కొన్ని ఎవిటేషన్ కలిపి వేరే గ్రామంగా నిర్మించుకోవచ్చని జీవోను ఆధారంగా చేసుకుని గజ సింగరాజపురం దళితవాడ, అక్కగారి పేట గ్రామ ప్రజల కోరిక మేరకు ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు. గ్రామ ప్రజలు మాట్లాడు తూ గత 65 సంవత్సరాలుగా అన్న దమ్ములుగా కలిసి గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసుకు న్నామని ఇంకా అభివృద్ధి చెందాలంటే తమకు కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేస్తే అభివృద్ధి ఇంకా చెందు తుందని ఇది గ్రామ ప్రజలు అభిప్రా యమని వారు తెలిపారు.

విద్యార్థుల మేధస్సు మెరుగుపడాలి:ఎంఈవో

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థుల మేధస్సు వంద రోజుల్లో మెరుగుపడాలని ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రోజువారీ ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ ఉదయం ఒక పాఠ్యాంశంపై రెమిడియల్ క్లాసులు, మిగిలిన గంటల్లో ప్రధాన సబ్జెక్టులపై ఏకాగ్రత పెంచుకోవాలని మండల రెండవ ఎంఈవో ఆవల మునిసుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా హిందీ పరీక్షను ఆయన పరిశీలించారు. పరీక్షలంటే భయం పోగొట్టి, పరీక్షలపై ఏకాగ్రత పెంచే వంద రోజులు కార్యచరణ, రోజువారీ రెమేడియల్ తరగతులు, సబ్జెక్టులు వారీగా ప్రాక్టీస్ ఏకాగ్రత పెంచి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగ పడుతుందన్నారు. పదో తరగతి పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ సాధన సహాయ పడు తుందన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రథమ , ద్వితీయ స్థానాలకు తీసుకొచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.

ఘనంగా అహోబిలం పారువేట ఉత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఇందిరా గాంధీ జాతీయ కళాకేంద్రం ఐజిఎన్‌సిఎ ప్రాంతీయ కేంద్రం, తిరుపతి, భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ నంద్యాల చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో 'అహోబిలం పారువేట ఉత్సవం' అంశంపై సింపోజియం, చర్చాగోష్ఠి, ప్రదర్శన కార్యక్రమాలను శుక్రవారం 12 డిసెంబర్ 2025న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనంలో నిర్వహించారు. అహోబిలం ఆలయానికి అనుబంధంగా ఉన్న అత్యంత వైభవోపేతమైన సంప్రదాయాల్లో ఒకటైన "అహోబిలం పారువేట ఉత్సవం" చారిత్రక, ఆచార–వ్యవహార, కళాత్మక కోణాలపై విశ్లేషణాత్మక చర్చకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. పండితులు, వారసత్వ నిపుణులు, సాంస్కృతిక రంగాల కార్యకర్తలు ఈ సందర్భంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ జీవనప్రవంతిలో నిక్షిప్తంగా ఉన్న ఉత్సవ సంప్రదాయాలపై విద్యాసంస్థలు శాస్త్రీయ దృష్టితో పరిశోధనలు కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పారువేట వంటి ఉత్సవాలు భారతీయ నాగరికత నిరంతర ప్రకాశాన్ని ప్రతిబింబిస్తాయని, విస్తృత పర్యవేక్షణ, పరిశోధన పత్రాల సేకరణ, సాంస్కృతిక ప్రచారం మరింత బలోపేతం కావాలని భావించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనిలో అరుదైన ఫొటోలు, సంప్రదాయ కళా చిత్రాలు, గ్రంథ సంపద, దృశ్య కథనాలు ప్రదర్శించారు. సామాజిక వర్గాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవం యునెస్కో గుర్తింపు పొందాటానికి అందరూ కృషి చేయాలనే నిర్ణయాన్ని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కే వెంకట నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, ప్రాంతీయ సంచాలకులు డాక్టరు కెటివి రాఘవన్, నంద్యాల, చాప్టర్ కో కన్వీనర్ కెబి సేతురామన్, సభా సంచాలకులుగా డాక్టరు పిటిజి రంగరామానుజాచార్యులు, సాంస్కృతిక వేత్తలు, పండితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్‌జీవోల తాలూకా ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : ఏపీ ఎన్‌జీవోల తాలూకా ఎన్నికలు పుత్తూరు పెన్షనర్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలకు తిరుపతి తాలూకా అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు ప్రధాన ఎన్నికల అధికారిగా, తాలూకా కార్యదర్శి బి లలిత్‌కుమార్ సహాయక ఎన్నికల అధికారిగా, జిల్లా కన్వీనర్ సి. రఘు పరిశీలకుడిగా వ్యవహరించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. 16 పోస్టులకు 16 నామినేషన్లు మాత్రమే రావడంతో, తాలూకా ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కొత్త తాలూకా కమిటీ అధ్యక్షుడుగా ఇ. శశిధర్ రెడ్డి, సహాధ్యక్షులుగా పి లోకనాథం, ఉపాధ్యక్షులుగా ఎం చలపతి నాయక్, ఏ. త్యాగరాజు, ఐ విజయ్‌కుమార్, కే శివయ్యను ఎన్నుకున్నారు. మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం. సుభాషిణి, కార్యదర్శిగా టీకే రాజీవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇ మురళి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్ మునికృష్ణయ్య, బి అనిల్‌కుమార్, పి ఇద్రైతుల్లా, డి రామయ్యను ఎన్నుకున్నారు. మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం సోనియా. కోశాధికారిగా ఎం శశికుమార్, డీఈసీ సభ్యుడుగా డి హరికృష్ణను ఎన్నుకున్నారు. అనంతరం కొత్త వారి వద్ద ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పుత్తూరు తాలూకా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

29 నుండి ఇన్నోవేషన్స్‌పై ప్రీమియర్ గ్లోబల్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కేఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, సస్టైనబుల్ ఫ్యూచర్ ఎనర్జీ డివైసెస్ కోసం ఉద్భవిస్తున్న థర్మోనానో ఏఐ పై అంతర్జాతీయ సదస్సు ను నిర్వహించడానికి సిద్ధమైంది. కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్. కోనేరు సత్యనారాయణ తెలిపారు.2025, డిసెంబర్ 29 నుండి 31 వరకు జరగనున్న ఈ కాన్ఫరెన్స్, థర్మల్ సైన్సెస్, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ ఎనర్జీ రంగాల్లో అగ్రగామి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. భవిష్యత్తులో సుజ్ఞాన పర్యావరణ హిత ఎనర్జీ టెక్నాలజీలను ముందుకు నడిపే వినూత్న ఆలోచనల మార్పిడికి ఈ వేదిక కీలక ప్లాట్‌ఫామ్‌గా నిలవనుంది. మద్రాస్ ఐఐటి, ఖతార్ యూనివర్సిటీ, కర్నూలు, ఢాకా, హైదరాబాద్, ఇతర ప్రముఖ సంస్థల నిపుణులు పాల్గొననున్నారు.

ANDHRA PRADESH
REVENUE SERVICES ASSOCIATION

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా సభ్యులు ఆమోదం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వీరు రెండు సంవత్సరాలు పాటు పదవుల్లో కొనసాగుతారు. అధ్యక్షులుగా డి భాస్కర్ డిప్యూటీ తహాశీల్దారు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా సిరీష తహాశీల్దారు, వైస్ ప్రెసిడెంట్‌గా స్వామినాథన్, డిప్యూటీ తహాశీల్దార్, వైస్ ప్రెసిడెంట్‌గా (మహిళ) ఉషారాణి డిప్యూటీ తహాశీల్దారు, వైస్ ప్రెసిడెంట్‌గా తనుజ డిప్యూటీ తహాశీల్దారు, కార్యదర్శిగా రమేష్ రెడ్డి డిప్యూటీ తహాశీల్దారు ఎన్నికయ్యారు. వీరిని రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డి , జిల్లా ట్రెజరర్ రూప్‌చంద్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో సంఘ బలోపేతం కోసం నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సమిష్టిగా సేవ చేస్తుందనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. కమిటీ మొత్తం సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కరెంట్ కట్

- పిచ్చాటూరులో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటలు వరకు..
- గోవర్ధనగిరి, వేలూరు, కారూరు సబ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3 వరకు కట్
- విద్యుత్ శాఖ ఏఈ సుబ్రమణ్యం వెల్లడి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నేడు రెండవ శనివారం కావడంతో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సుబ్రమణ్యం తెలిపారు. పిచ్చాటూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన వివరించారు. వేలూరు, గోవర్ధనగిరి, కారూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు. మండలంలో ఈ విద్యుత్ అసౌకర్యానికి రైతులు, వినియోగదారులు సహకరించాలని ఏఈ సుబ్రమణ్యం కోరారు.

సత్యవేడు: మండలం దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య పేర్కొన్నారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఇందులో భాగంగా దాసుకుప్పం, పుదుకుప్పం, మదనంజేరి, ఆంబాకం, సీతారాంపేట, పేరడం, నాగలాపురం మండలం సురుటుపల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామన్నారు. సబ్ స్టేషన్ మరమ్మతులు, విద్యుత్ స్తంభాల వద్ద చెట్లు తొలగింపు వంటి పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చేస్తున్నామన్నారు.

కేన్సర్‌పై పోరాటానికి తుడా శ్రీకారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తుడా కార్యాలయంలో ఎస్‌విఐసిసిఎఆర్, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చి ఆధ్వర్యంలో తుడా సిబ్బందికి కేన్సర్‌పై అవగాహన, ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్‌విఐసిసిఎఆర్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రణీత్ మాట్లాడుతూ కేన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఆధునిక సాంకేతికతతో ప్రస్తుతం కేన్సర్ చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌విఐసిసిఎఆర్, టాటా ట్రస్టు అందిస్తున్న సేవలను అభినందించారు.

మండల అకడమిక్ మానిటరింగ్ టీం తనిఖీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి ఎంఆర్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకడమిక్ మానిటరింగ్ టీం శుక్రవారం తనిఖీ చేపట్టింది. ఈ టీమ్‌కు తిరుపతి పట్టణ ఎంఇఒ భాస్కర్ నాయక్ కన్వీనర్‌గా, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హరినాథ్‌రెడ్డి, మునిచంద్ర, ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున సభ్యులుగా ఉంటూ తనిఖీ చేశారు. ప్రతి తరగతిలోని విద్యార్థుల నోట్ బుక్స్ ను, అసెస్మెంట్ బుక్స్ ను, మార్కుల వివరాలను, విద్యార్థులు వెనుకబాటుకు గల కారణాలను పరిశీలన చేశారు. ఇందులో భాగంగా రఘునాథ్, మహాలక్ష్మి, శేఖర్ బాబు, వరలక్ష్మి, వసుంధర సబ్జెక్టు ఉపాధ్యాయులుగా తనిఖీ చేశారు.అనంతరం ఎంఇఒ బాలాజీనాయక్ మాట్లాడుతూ సి, డి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలని సూచనలు చేశారు.

స్పోర్ట్స్ సిటీకి 28.37 ఎకరాల భూమి కేటాయింపు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి దామినేడు వద్ద ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థకు 28.37 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలోనే శాప్ ఛైర్మన్ రవినాయుడు తిరుపతిలో క్రీడాభివృద్ధికి భూమి కేటాయించాలని సిఎం, డిప్యూటీ సిఎం, ఐటి శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే భూ కేటాయింపులు జరిగాయి. తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మారుస్తామని, త్వరలోనే స్పోర్ట్స్ సిటీని నిర్మించడానికి శ్రీకారం చుడతామని రవినాయుడు చెప్పారు.

క్రీడా పరికరాలు, పోర్టబుల్ జనరేటర్లు వితరణ

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్ , టి హెచ్ కె పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు.

సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జపనీస్ కంపెనీస్ గ్రూప్ రూ. 2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందచేసింది. ఇందులో చిన్న పిల్లలు ఆరుబయట ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, స్వింగ్, సీసా వున్నాయి. ఈ కార్యక్రమంలో జపనీస్ కంపెనీస్ గ్రూప్ ప్రతినిధులు తకేషి ఒగావా (మియామా ఎలక్ట్రిక్ ఇండియా), మగోషి (ఆల్సోక్), తోమిటా (ఐసాన్), ఉచిదా (డైకి అల్యూమినియం), కొమొరి (డైకి అల్యూమినియం), రాజీవ్ (ఐఎంఒపి) హాజరై విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఆటల్లో పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ. 3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టి హెచ్ కె పరిశ్రమ జిల్లా అగ్నిమాపకశాఖకు పంపిణీ చేసింది. శ్రీసిటీ ఫైర్ స్టేషన్ ఆవరణలో టి హెచ్ కె డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకొటొ సాడో, హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పురుషోత్తమన్ చేతుల మీదుగా జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్యకు జనరేటర్లను లాంఛనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు అగ్నిమాపక అధికారి రాజయ్య, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్ పాల్గొన్నారు. జపనీస్ కంపెనీస్ గ్రూప్ , టి హెచ్ కె సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు.

రెండు నెలల్లో అందుబాటులోకి 'ఈట్ స్ట్రీట్'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:

ఈట్ స్ట్రీట్ నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లోని షాపులను టెండర్ ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని అలవరుచుకోవాలి

ప్రజాశక్తి -రామచంద్రపురం:

గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయ పంటలను సాగు చేయాలని దక్షిణ మండల వ్యవసాయ సహా పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి కోరారు. శుక్రవారం మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేకపాటి గౌతమ రెడ్డి వ్యవసాయ కళాశాల, తిరుపతి ఆచార్య ఎన్జీరంగా ప్రాంతీయ పరిశోధన స్థానం సంయుక్తంగా రైతు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకపాటి గౌతమ్ రెడ్డి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి బి మమత, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, ప్రతిమ, నాగ మాధురి, జాన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కదిరి మోహన్, సునీత, శ్రీనివాసరావు, వ్యవసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

దారి వివాదం పరిశీలన

ప్రజాశక్తి-బాలాయపల్లి:

మండలంలోని కయ్యూరు గ్రామానికి చెందిన రావిళ్ల రాఘవేంద్ర అనేవ్యక్తి పోలాల్లోకి వెళ్లేదారిని కొందరు అడ్డుకుంటున్నారనే ఫిర్యాదు మేరకు తహాశీల్దారు విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ వెంకటసుబ్బానాయుడు అనే వ్యక్తి పొలాల్లోకి వెళ్ల నివ్వకుండా గేటు ఏర్పాటు చేశారని వివరించారు. దారికి అడ్డుగా ఏర్పాటు చేసిన గేటు ను తహసీల్దార్ పరిశీలించి దారి కి ఇబ్బంది లేకుండా చూడాలని రైతులకు సూచించారు. దారి రైతులు అందరి అవసరం అని అలాంటి దారులు ఆక్రమించడం సరికాదని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరి శ్రీకాంత్, మండల సర్వేయర్ పూజిత, విఆర్ ఓ మేకలయ్య పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బు స్వాహా

వ్యక్తి పై కేసు నమోదు

ప్రజాశక్తి- పుంగనూరు:

నిరుద్యోగులుగా ఉన్న వారికి ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేవీ రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అడవినాథకుంట గ్రామానికి చెందిన రత్నరెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి పట్టణంలోని కొత్త ఇండ్లులో కాపురం ఉన్నాడు. ఇతనికి పట్టణంలోని సూర్య నగర్‌కు చెందిన మురహరి స్నేహితుడు. మహేందర్ రెడ్డికి రాఘవ కుమార్తె తలారి వాసవి, టి.శ్రీవిద్య, పి.వినయ్ కుమార్‌లకు సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని వారి వద్ద నుండి 2024 ఫిబ్రవరి 24న రూ.4,87,000లు తీసుకున్నాడు. అప్పటినుంచి ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించలేదని వాయిదాలు వేస్తూ వచ్చాడు. డబ్బు తిరిగి ఇవ్వమన్నందుకు వారిని బెదిరించడం కూడా జరిగింది. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

క్రైం న్యూస్

పనిమనిషే హంతకుడు

జయమ్మ హత్య కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో సంచలనం సష్టించిన వైసిపి శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు, ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల అధినేత చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తల్లి జయమ్మ హత్య కేసును పోలీసులు ఛేదించారు. పనిమనిషే పథకం ప్రకారం హతమార్చినట్లు గుర్తించారు. ఆ వివరాలను తిరుపతి ఎస్పీ కార్యాలయంలో ఎస్పి సుబ్బరాయుడు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గత నెల 27వ తేదీన శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని పుల్లారెడ్డి కండ్రిగలో నివాసం ఉంటున్న వద్ద దంపతులపై అగంతకుడు కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో జయమ్మ ప్రాణాలు కోల్పోగా, ఆమె భర్త మహదేవ రెడ్డి గాయపడ్డాడు. జయమ్మ కుమారుడు మధుసూదన్ రెడ్డి ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పనిమనిషి సన్నిరెడ్డి రమేష్ రెడ్డే(పుల్లారెడ్డి కండ్రిగ) పథకం ప్రకారం హత్య చేసినట్లు గుర్తించారు. శుక్రవారం తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం క్రాస్ వద్ద నిందితుడు రమేష్ తచ్చాడుతుండగా అదుపులోకి తీసుకొని విచారించడంతో నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు హత్యకు ఉపయోగించిన కత్తి, గ్యాస్ కట్టర్, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్, బంగారు గాజులు, బంగారు చైనును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు వివరించారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిందితుడు, వాటి నుంచి బయటపడేందుకు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు ఎస్పీ చెప్పారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టు టౌన్ సిఐ నాగార్జున రెడ్డి బందాన్ని ఎస్పీ అభినందించారు. శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చారు. క్రైమ్ నెంబరు 05/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా కరకంబాడి బీటు పరిధిలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు, తిరువన్నామలై జిల్లా కు చెందిన వెల్లయ్యన్ శివాజీ, మోహన్ శంకర్. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. నిందితులకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-బాలాయపల్లి:

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఊట్లపల్లి గిరిజన కాలనీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కాలనీకి చెందిన ఏకోలు పెంచలమ్మ ఆమె భర్త ఇంట్లో ఉండగా ప్రమాదవ శాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వస్తుండడంతో గమనించిన పెంచలమ్మ బయటకు పరుగులు తీసి చూడగా ఇళ్లు కాలిపోతూ మంటలు ఎగసిపడుతుండడంతో వెంకటగిరి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంటిలోని సామగ్రి మొత్తం పూర్తి గా బూడిద పాలైంది. పూమారు 50 వేలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక శాఖాదికారులు అంచనావేశారు. ఇళ్లు దగ్గం కావడంతో ఏకోలు పెంచలమ్మ కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు.

TATA TRUSTS

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

మండలం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహాలను అరికట్టేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. బాల్యవివాహాల కారణంగా కలిగే అనర్ధాలు, పౌష్టికాహారాలు లోపిస్తే కలిగే అనర్ధాలు, ప్రభుత్వం అందించే పోషకాలు గురించి, బియ్యం, ఉప్పు, ఆయిల్, పాలు, గోధుమపిండి విలువలున్న ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు, పిల్లల చేరుకోవలసిన లక్ష్యాల గురించి. తెలిపారు. మండలం లోని అన్ని జెడ్పీహెచ్ఎస్ స్కూల్స్ లో బాలల హక్కుల గురించి పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులను ఎంఈఓ తిరుమలాదేవి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం భువనేశ్వర్, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ సీడీపీఓ సంధ్య, సూపర్వైజర్ శ్రీదేవి, అనిత జి.ఎం.ఎస్ కె ఇందుమతి, రెడ్డి లీలా సాయి, టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ సంతోష్, జిల్లా బాలల రక్షణ కౌన్సెలర్ జ్యోతీశ్వర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.